


సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229







ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 25 ఎడిటర్ : పాలగోని రాజేష్ మంగళవారం 18 -02-2025 పేజీలు : 8 వెల : 4-00

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

## క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలి- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశాలు





**హైదరాబాద్,సూర్యటుడే న్యూస్**

రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి..రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర స్థాయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని

మిగతా 2లో

# మహా కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు



**ప్రయాగరాజ్ (యుపి), సూర్యటుడే న్యూస్**

ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దంపతులు పుణ్యస్నానాలు చేశారు. త్రివేణి సంగమం షాహి స్నానఘట్టంలో సాంప్రదాయబద్ధంగా స్నానాన్ని ఆచరించి గంగాదేవికి పూజలు చేసి, హారతులు ఇచ్చారు. పితృదేవతలను స్మరించుకుంటూ

మిగతా 2లో

## శామ్ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం

- బిజెపి నుంచి విమర్శల పరంపర
- కాంగ్రెస్‌కు సంబంధం లేదన్న జైరామ్ రమేశ్



వివరాలు 2లో



## జర్నలిస్టుల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే

2లో

- ప్రత్యేక చట్టాలతో పాత్రికేయుకుల రక్షణ
- విశాఖలో జర్నలిస్ట్ సంఘాల నేతల ఆందోళన

## కులగణను పక్కదారి పట్టించే యత్నాలు

- రాహుల్ కులం పేరుతో బిజెపి వ్యర్థ రాజకీయం
- బండి వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క

2లో



# సోనియా కుటుంబం ముమ్మాటికీ హిందువులే

- వారంతా గాంధీ వారసులని ప్రపంచానికి తెలుసు
- జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్
- సిఎం రేవంత్‌ను అభినందించిన అజయ్





**హైదరాబాద్,సూర్యటుడే న్యూస్**

గాంధీ కుటుంబానికి రాహుల్,ప్రియాంకలు వారసులని, వారు పక్కా హిందువులని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాహుల్ కుల, మతాలపై విమర్శలు వస్తున్న వేళ ..వారు పక్కా హిందువులేనని సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమక్షంలో స్పష్టం చేశారు. జై బాపు, జై సంవిధాన్ ప్రోగ్రాం కోసం ఇక్కడికి వచ్చానని, సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేశారు.. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. కులగణన సిటీ స్కాన్ లాంటిదని, 46శాతం బీసీలకు లోకల్ బాడీ ఎన్నికల్లో అమలు చేస్తోందన్నారు. కులగణన వలన వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇది గేమ్ చేయింజర్ లాంటిదని, దేశంలో అన్ని రాష్ట్రాల్లో కూడా కులగణన చేయాలన్నారు.

బీజేపీ రాజ్యంగం మీద దాడి చేస్తుందన్నారు అజయ్ సింగ్ యాదవ్. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం మీద దాడి చేస్తుంటే.. రాహుల్ గాంధీ ఒక్కడే ప్రతి పక్ష నేతగా బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తుండన్నారు.

మిగతా 2లో

# ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు

## అక్రమార్కులపై చర్యలకు ఆదేశం- ఇసుక అక్రమాలపై సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్,సూర్యటుడే న్యూస్**

ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు



మిగతా 2లో

సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం18 ఫిబ్రవరి 2025

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు

(మొదటి పేజి (తరువాయి)

సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్నారు.
రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఇసుక అక్రమ దందాపై కఠిన చర్యలు

(మొదటి పేజి (తరువాయి)

నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా




కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారతీయ సంస్కృతికి ఆలయాలే నిదర్శనం

(మొదటి పేజి (తరువాయి)

ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని వ్యాఖ్యానించారు. తిరుపతి వేదికగా 2వ ఇంటర్నేషనల్ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పోను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్‌తో కలిసి ప్రారంభించారు చంద్రబాబు.. మూడు రోజుల పాటుఈ టెంపుల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కొనసాగనుంది..తిరుపతిలో ప్రారంభమైన అంతర్జాతీయ ఆలయ కన్వెన్షన్ అండ్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతికి వచ్చిన అందరికీ స్వాగతం పలుకుతూ.. ఈ ఎక్స్‌పోలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. కుంభమేళాలో 55 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారని చెబుతూ..ఇదొక మహత్తర ఘట్టమని అన్నారు. అంటే, దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాదు.. అభివృద్ధికి సూచికలు అని అభివర్ణించారు.. దేశాబి వృద్ధిలో టెంపుల్ టూరిజం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.. ఇవాళ ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు తయార వుతు న్నాడు. ఎందరో భక్తులు రూ.కోట్ల విరాళాలు ఇస్తున్నారు. ఆ విరాళాలను పేదల శ్రేయస్సు కోసం ఖర్చు చేస్తున్నాం అని అన్నారు. కుటుంబ వ్యవస్థ మన దేశానికి అతిపెద్ద బలం. మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర అన్నారు. దేవుడికి సేవచేయడం అన్నింటి కంటే ఎంతో గొప్పది. తిరుమల బాలాజీ అంటే కోట్లాది మంది భక్తుల విశ్వాసం.



నమ్మకం. ఏపీలోని దేవాలయాలకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పిస్తాం. తిరుమలలో 75శాతం పచ్చదనం ఉండేలా చూస్తు న్నాం. ఏపీలోని దేవాలయాల సర్క్యూట్ ఏర్పాటు చేస్తున్నాం. దేవాలయాల్లో గ్రీన్ ఎనర్జీ వినియోగిస్తాం. దేవుడికి సేవచే యడం అన్నింటికన్నా గొప్ప కార్యక్రమం అని చంద్రబాబు అన్నారు. ఏపీలోని దేవాలయాల్లో అన్నదానం కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రారంభించారు. నిత్యం లక్షలాది మంది భక్తులు అన్నప్రసాదం తీసుకొం టున్నారు. ప్రపంచ ప్రజలంతా సుఖశాం తులతో ఉండాలని మనం కోరుకుంటాం అని చెప్పారు.టెక్నాలజీ అందిపుచ్చు కోవడంలో మనం ముందున్నాం. దేశంలో యువత ఎక్కువగా ఉండటం మనకు మరో అదృష్టం. 2047 నాటికి మనం నంబర్. 1 లేదా 2కు చేరుకోవాలి. పి4 విధానంలో దేశంలో మౌలికవసతులు మరింత పెరగాలి. ఏపీలోని దేవాలయాల్లో మౌలిక వసతులు పెంచాం.

## మహా కుంభమేళాలో మంత్రి లోకేష్ దంపతుల పుణ్యస్నానాలు

(మొదటి పేజి (తరువాయి)

బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేష్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు, ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుంది. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకం. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేష్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించారు.

## కులగణను పక్కదారి పట్టించే యత్నాలు

హైదరాబాద్,ఫిబ్రవరి17(ఆర్ఎన్ఎ):లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యల పట్ల మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు, రిజర్వేషన్లు కల్పించాలన్నదే రాహుల్ గాంధీ అభిమతమని స్పష్టం చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేయాలని రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ..రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా బీసీ కులగణన కోసం పట్టుబడుతున్నారన్నారు. కులగణన అంశాన్ని పక్కదారి పట్టించేందుకు రాహుల్ గాంధీని బీజేపీ నేతలు టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ విజన్ ఉన్న నాయకుడని తెలిపారు. 30 సంవత్సరాలుగా ఎలాంటి మంత్రి పదవుల్లో లేకుండా దేశం కోసం పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. అందుకే గ్రామ స్థాయి నుంచి ప్రధాని వరకు రాహుల్ గాంధీని టా÷-గ్గ÷ట్ చేస్తూ కించపరిచే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. విద్వేష, విధ్వంసమే బీజేపీ విధానమని వ్యాఖ్యలు చేశారు.

## సోనియా కుటుంబం ముమ్మాటికీ హిందువులే

(మొదటి పేజి (తరువాయి)

మోడీ, అమిత్ షా లో ఈడీ,సిబిఐలతో కాంగ్రెస్ నేతపై లతో దాడి చేస్తున్నారని, మహారాష్ట్ర, హరియాన ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా పుంజుకుందన్నారు. అంతేకాకుండా.. ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లు ముద్దు అనేది కాంగ్రెస్ నినాదం.. ఓబీసీ విద్యార్థులు ఎలాంటి స్కాలర్ షిప్ లు,నీట్ లో సీట్లు పొందలేక పోతున్నారు.. కేంద్ర ప్రభుత్వం క్రిమిలేయర్ ను ఎత్తి వేయాలన్నార. కాంగ్రెస్ ముస్లిం పార్టీ కాదని, 2011 లో కులగణన చేశారన్నారు. 2014 లో ఎందుకు పార్లమెంట్ లో బిల్ పెట్టలేదని ఆయన వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆయన సిఎం రేవంత్‌ను కలిశారు. ఇదే సందర్భంగా భాజపా నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ముందా అని సంజయ్‌ను ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. 'బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్ దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలవా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు.

# శామ్ వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో తీవ్ర కలకలం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి17 చైనా మనకు శత్రువు కాదు' అన్న పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా వ్యాఖ్యతో తమకు సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. పిట్రోడా అభిప్రాయాలు పార్టీ వైఖరిని ప్రతిబింబించవని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. తొలి నుంచి చైనాతో భారత్ అనుసరిస్తున్న వైఖరి ఇరు దేశాల మధ్య శత్రుత్వం పెంచుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత శామ్ పిట్రోడా తెలిపారు. చైనాను భారత్ శత్రువుగా చూడవద్దని పేర్కొన్నారు. సోమవారం శామ్ మీడియాతో మాట్లాడారు. ఆ దేశం నుంచి వచ్చే ముప్పు ఊహకు అందని విధంగా ఉంటుందని హెచ్చరించారు. చైనాను గుర్తించడంతో పాటు గౌరవించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఇప్పటి నుంచి భారత్ తన వైఖరి మార్చుకొని చైనాను శత్రువులా చూడాటం మానుకోవాలని శామ్ సలహా ఇచ్చారు.'చైనాపై శామ్ పిట్రోడా వ్యక్తం చేసినట్లుగా పేర్కొంటున్న అభిప్రాయాలు కచ్చితంగా భారత జాతీయ కాంగ్రెస్‌వి కావు. చైనా మన అతిపెద్ద విదేశాంగ విధానం, బాహ్య భద్రత, ఆర్థికపరమైన సవాల్‌గా కొనసాగుతుంది' అని రమేష్ తన పోస్ట్‌లో స్పష్టం చేశారు. పిట్రోడా తరచు చేసే వ్యాఖ్యలు ఆ పార్టీని వివాదాల్లోకి నెడుతుంటాయి. భారత్ దృక్పథం మారవలసిన అవసరం ఉందని, చైనాను శత్రువుగా భావించడాన్ని న్యూఢిల్లీ నిలిపివేయాలని పిట్రోడా ఇటీవల ఒక ఇంటర్వ్యూలో సూచించారు. చైనా మొదటి నుంచి శత్రువు అనే భావనను మార్చుకో వలసిన అవసరం ఉందని అనుకుంటు న్నాను. అది కేవలం చైనాకు కాదు, కానీ ప్రతి ఒక్కరికీ/ చైనా నుంచి ఏమి ముప్పు ఉందో నాకు తెలియదు. యుఎస్‌కు ఒక శత్రువును నిర్వచించే అలవాటు ఉన్న కారణంగా ఈ అంశాన్ని అతి చేశారని భావిస్తున్నాను' అని పిట్రోడా 'ఐఎఎన్ఎస్' వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. దేశ భిన్నత్వంపై పిట్రోడా గతంలో చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వివాదాస్పదం అయిన నేపథ్యంలో ఆయనను నిరుడు ఒక నెలపైగా ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (ఐఒసి) చైర్మన్ పదవి నుంచి తొలగించిన విషయం విదితమే.ఆ వ్యాఖ్యలు జాతి వివక్ష, వలసవాద మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. తన వ్యాఖ్యల నేపథ్యాన్ని, బిజెపి తన వ్యాఖ్యలను దురుద్దేశంతో తప్పుగా అన్వయించిందని ఆరోపించిన తరువాత పిట్రోడాను ఐఒసి చైర్మన్‌గా నిరుడు జూన్‌లో తిరిగి నియమించారు. ఆ సమయం లో తాను భవిష్యత్తులో ఎటువంటి వివాదానికీ తావు ఇవ్వబోనని పిట్రోడా 'హామీ ఇచ్చారు' అని జైరామ్ రమేష్ తెలిపారు, అయితే, పిట్రోడా ఆ మాటలను నిర్ద్వంద్వంగా ఖండించారు. అదిరమేష్ వ్యక్తిగత అభిప్రాయమని పిట్రోడా అన్నారు. కాగా, పిట్రోడా వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా ఆక్షేపించింది. పిట్రోడా వ్యాఖ్యలు చైనాకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు చేసే ప్రకటనలకు అనుగుణంగా ఉన్నాయని బిజెపి అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విలేకరుల గోష్ఠిలో ఆరోపించారు.

## ప్రజల గుండెల్లోంచి కెసిఆర్‌ను తొలగించలేరు

### - కెసిఆర్ బర్త్‌డే సందర్భంగా మొక్కలు నాటిన ఎమ్మెల్యే
### -ఫ్లెక్సీలుచించివేతపై మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి,ఫిబ్రవరి17:కేసీఆర్ ఫ్లెక్సీలు, బ్యానర్లను మీరు చించేయొచ్చు కానీ.. ప్రజల గుండెల్లో నుంచి మాత్రం కేసీఆర్‌ను తొలగించలే రని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రజల దృష్టిని మరల్చేందుకే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. గత పదేండ్లలో ఏ నాయకుల ఫ్లెక్సీలను తాము చింపేయలేదని స్పష్టం చేశారు. కేసీఆర్ బర్త్ డే సందర్భంగా మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే గ్రౌండ్‌లో, చందన చెరువు కట్టపై ఆమె మొక్కలు నాటారు. అనంతరం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్‌కు భగవంతుడు నిండు నూరేళ్లు ప్రసాదించాలని ప్రార్థించారు. ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ బొమ్మ కనిపిస్తేనే భయం వేస్తోందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమ నేతను రాష్ట్రంలో జీవించే హక్కు లేదని విమర్శించారని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చిల్లర మల్లర రాజకీయాలకు పాల్పడుతుందని ఆమె మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలను



నెరవేర్చకుండా కేసీఆర్‌పై ఆరోప ణలు చేయడం సిగ్గుచేటు అని విమర్శిం చారు. 14 సంవత్సరాలు ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు సుదీర్ఘ పరిపాలన ప్రజలకు అందించిన ఘనత ఆయనదే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాలను ఒకతాటిపై తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేశ్ రెడ్డి, సిద్దాల లావణ్య, దిండు భూపేశ్ గౌడ్, దీప్‌లాల్ చౌహాన్, అర్కల భూపాల్ రెడ్డి, శీను నాయక్, విజయలక్ష్మి, రామిడి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రక్షణ బాధ్యత ప్రభుత్వాలదే



విశాఖపట్నం, దేశ వ్యాప్తంగా జర్నలిస్టుల రక్షణ బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదేనని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఎజె) గంట్ల శ్రీనుబాబు కోరారు. పాత్రికేయుల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగా చట్టం చేయాలని, రెండు దశాబ్దాలుగా పాత్రికేయ సంఘాలు కోరుతున్నాయన్నారు. విజయనగరం జిల్లా మక్కువ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ మల్వాడా రామారావుపై అక్కడ టీడీపీ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు దాడి చేయడంతో పాటు, రామారావును చంపుతానని బెదిరించడంతో సోమవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, కలెక్టర్లుకు స్థానిక నాయకత్వాలు వినతిపత్రాలు అందజేశాయి. రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు విశాఖలో కూడా విశాఖ డీఐజీ గోపినాధ్ జెట్టి కార్యాలయంలో జర్నలిస్టులంతా కార్యాలయం మేనేజర్ సూర్యారావు, సీసీ గణేష్‌లను కలిసి వినతిపత్రం అందించారు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
మంగళవారం18 ఫిబ్రవరి 2025

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



నాంపల్లి, సూర్య టుడే :తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మర్రిగూడ మండలం యరగండ్ల పల్లి గ్రామం లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, యువ నాయకులు వల్లంల సంతోష్ యాదవ్ సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూరాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించారని తెలిపారు. తెలంగాణలో అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.కెసిఆర్ ప్రభుత్వం లేని లోటు స్పష్టంగా కనబడుతుందనిఅన్నారు .మళ్లీ కెసిఆర్ పాలనే కావాలని గ్రామాల్లో ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదని వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా రైతులు, పేద ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. మళ్లీ రాష్ట్రంలో కెసిఆర్ పాలన రాబోతున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ వార్డు సభ్యులు,సింగిల్ విండో డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 17 ). .యాచారం మండల పరిధి లో నల్లవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009- 10 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం మాల్ (వెంకటేశ్వర నగర్ )లోని అమ్ములు కన్వేన్షన్ హాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ విద్యార్థులంతా 13 ఏళ్ల తరువాత ఒక్కచోట కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. అంతే కాకుండా ఈ సందర్భంగా వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వారు చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు తామంత పలు వ్యాపారాలు నిర్వహించుకుంటూ, తమ జీవితాలను సాఫీగా కొనసాగిస్తూ వివిద స్థాయిల్లో ఉన్నామని విద్యార్థులు తెలిపారు. ఈ విద్యార్థులకు నాడు పాఠ్యాంశాలు బోధించిన అధ్యాపకులు సుదర్శన్, అనిత, విజయశ్రీ, హరిదాస్, చంద్రారెడ్డి, లక్ష్మణ్, అమరజ్యోతి, స్వప్న, ఉదయలక్ష్మి, సాధేకకైలను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి వారందరిని శాలువలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చండూర్ లో ఘనంగా
## కేసిఆర్ జన్మదిన వేడుకలు



చండూర్ ఫిబ్రవరి 17 (సూర్య టుడే):
సోమవారం రోజు బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన సందర్భంగా చండూర్ చౌరస్తాలో బిఆర్ఎస్ మండల పార్టీ, టౌన్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చండూర్ మాజీ ఎమ్ పి పి తోకల వెంకన్న, టౌన్ అధ్యక్షులు కొత్తపటి సతీష్ , మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, గుంటి వెంకటేశం, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దగోని వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు సతీష్, యువజన నాయకులు అనిల్ రావు, టౌన్ ఉపాధ్యక్షులు నకరికంటి రామలింగం,మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి, పున్న సైదులు, ఇరిగి రామన్న, ఇరిగి గురునాథం, ఇరిగి రామకృష్ణ, భూతరాజు వెంకన్న, మహిళ నాయకురాలు సంగెపు సువర్ణ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేసిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.





కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి 17)
మాజీ ముఖ్యమంత్రి తెలంగాణ ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఘనంగా జరుపుకుంటున్నారు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. కెసిఆర్ జన్మదినన్ని పురస్కరించుకొని సోమవారం ఆయన మండలంలోని ఎస్ బి పల్లి గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు. ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అపర భగీరథుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయన కొనియాడారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు కడల శ్రీశైలం, నాయకులు ఎమ్మె నరసింహ, అంబటి కృష్ణ, ఎమ్మె అజయ్, తిరుపతయ్య, బుడుగు ఆంజనేయులు, అంబటి కన్నయ్య, రాజేష్, ఎమ్మె ఐలేష్, ఎమ్మె రాఘవేందర్, జె మహి, అర్ల కుమార్, ఎస్ మల్లేష్, అంబటి చంద్రయ్య, మియ్యాడ కుమార్, చెక్కల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నాగిళ్ల లక్ష్మమ్మ మృతి బిఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు

బిఆర్ఎస్ పార్టీ రాష్ట నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 1 చింతపల్లి మండలం వింజమూరు గ్రమానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగిళ్ల బాలయ్య గారి మాతృ మూర్తి నాగిల్ల లక్ష్మమ్మ మృతి బిఆర్ఎస్ పార్టీ కి తీరని లోటు అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు వింజమూరు గ్రామంలో నాగిల్ల లక్ష్మమ్మ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...... నాగిళ్ల లక్ష్మమ్మ మృతి బాదాకరమని నాగిళ్ల బాలయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట దండేటికర్ ప్రసాద్, దండేటికార్ మోహన్, అరెకంటి రాధాక్రిష్ణ, మిడిదొడ్డి లక్ష్మయ్య, మిడిదొడ్డి రామస్వామి, అరేకంటి మురళీ,విజయ్, ఏర్పుల జంగయ్య, పోలే చిన్న బండ్ల కాశయ్య తదితరులు ఉన్నారు.

## మనవత్వం చాటుకున్న అదిబట్ల పోలిసులు



ఆదిబట్ల,సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి17
మాతృదేవోభవ అనాధ ఆశ్రమం ఆధ్వర్యంలో మతిస్థిమితంలేని వ్యక్తిని చేరదీసారు. బొంగ్లూర్ పరిసర ప్రాంతంలో మతిస్థిమితంలేని వ్యక్తి నిర్మానుష్య ప్రాంతంలో గత మూడు,నాలుగు రోజులుగా మాసిన బట్టలు,కాలికి గాయంతో దుర్భరమైన స్థితిలో తిరుగుతుండగా స్థానికులు గమనించి మాతృదేవోభవ అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు గట్టు గిరికి సమాచారం అందించడంతో వారి టీంతో కలిసి అక్కడికి వెళ్లి ఆవ్యక్తి వివరాలు తెలుసుకోగా తనపేరు మురుగదాస్ అని తమిళనాడు అని మాత్రమే చెప్తున్నాడు. దీంతో అతని పరిస్థితిని గమనించి ఆదిబట్ల ఎస్.ఐ వెంకటేష్ సమక్షంలో ఆ వ్యక్తిని చేరదీయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఐ వెంకటేష్ మాట్లాడుతూ మతిస్థిమితం సరిగ్గా లేని అభాగ్యులను చేరదీసి వారికి అన్నిరకాల వసతి,మానసిక వైద్యాన్ని అందించి మాములు మనుషులుగా మార్చి కుటుంబసభ్యుల చెంతకు చేర్చుతున్న గట్టు గిరి సేవలను కొనియాడారు. వారు చేసే సేవాకార్యక్రమాలకు రాచకొండ పోలీస్ కమీషనరేట్,ఆదిబట్ల పోలీస్ తరుపున ఎల్లవేళలా సహాయ,సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేకగూడకు బస్ కావాలని TSRTC ప్రాంతీయ మేనేజర్ కు వినతి పత్రం అందజేసిన శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య



నందిగాం సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 17
నందిగామ మండలం మేకగూడ గ్రామానికి నూతనంగా %=ుజ% బస్ ప్రారంభించాలని ఈరోజు రాజేంద్రనగర్ %ూ=ుజ% ప్రాంతీయ మేనేజర్ బద్రీనాథ్ కు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, దేపల్లి అశోక్ గౌడ్ లు వినతి పత్రాన్ని అందజేశారు. ఇందులో భాగంగా మేనేజర్ బద్రీనాథ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మల్చలం మురళి, మేకగూడ గ్రామస్తులు భాను ప్రసాద్, సాయి ప్రకాష్, రవి తేజ, రాఘవేందర్, శ్రీను, ప్రేమ్, దీక్షిత్, సత్యం, వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం





షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 17): కేశంపేట్ మండలంలోని పలు గ్రామాలలో ఉపాధి హామీ పనులు ప్రారంభించినట్లు కేశంపేట్ ఎంపీడీవో తెలిపారు. సోమవారం మంగలికూడా గ్రామం లో ఫార్మేషన్ రోడ్డు ఉపాధి హామీ పనిలో 29 మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు, అల్వాల గ్రామ పంచాయతీ లోని తులవాని గడ్డ గ్రామము లో 25 మంది ఉపాధి హామీ కూలీలతో పనులు ప్రారంభించడం జరిగినది, కేశంపేట లో 29 మంది ఉపాధి హామీ కూలీలతో పనులను ప్రారంభించడం జరిగిందని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తేలిపారు .కార్యక్రమంతో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు టిఏలు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఎంపీవో కిష్టయ్య పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ స్కాలర్ షిప్ కు విద్యార్థులు ఎంపిక




షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 17): కేశంపేట్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేట, విద్యార్థులు నేషనల్ మెన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్ ఎం ఎం ఎస్) -2024-25 కు ఎంపికయ్యారు. ప్రతి సంవత్సరం 8వ తరగతి స్థాయిలో నిర్వహించే ఈ పరీక్షలో ఈ సంవత్సరానికి గాను కొత్తపేట పాఠశాల నుంచి జువ్వ స్పందన,
మారేపల్లి శరణ్య, కుంటి యోగీశ్వర్ లు ఎంపికైనారు. ఇందులోఎంపిక అయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ ఉపకార వేతనం అందిస్తుంది. ఇందుకు ప్రోత్సహించిన సబ్జెక్టు టీచర్లను కంప్యూటర్ శిక్షకుడు గోపిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్ అభినందించిచారు. ఈ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చే సంవత్సరానికి గాను ఎక్కువ మంది విద్యార్థులు (ఎన్ ఎం ఎం ఎస్) కు ఎంపిక అయ్యే విధంగా ప్రోత్సాహం అందించాలని కేశంపేట్ విద్యాధికారి సూచించారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229
మంగళవారం18 ఫిబ్రవరి 2025

# రామోజీ ఫిలిం సిటీలో ఇంటి స్థలాలను ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం ధర్నా

- ఇంటి స్థలాలను కబ్జా చేసిన రామోజీ యాజమాన్యం పై కేసు నమోదు చేయాలి.

-సిపిఎం పార్టీ శ్రేణులు





ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 17
ఇంటి స్థలాలను కబ్జా చేసిన రామోజీ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఇంటి స్థలాల పట్టాలు ఉన్న లబ్ధిదారులతో కలిసి ధర్నా చేసారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి సిపిఎం పార్టీ శ్రేణులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ... పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను కబ్జా చేసిన రామోజీ యాజమాన్యం పై వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 2007 సంవత్సరంలో ఇంటి స్థలం లేని పేదలందరికీ ఇంటి స్థలం ఇవ్వాలని పోరాటం చేసిన ఫలితంగా 2007 సంవత్సరంలో అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామంలో సర్వేనెంబర్ 189లో 12ఎకరాలు, 203లో 8ఎకరాల 4గుంటల భూమిని నాగన్ పల్లి, పోల్కంపల్లి, రాయపోల్, ముకునూర్ గ్రామాలకు చెందిన 675 మంది పేదలకు 60 గజాల చొప్పున ఇంటి స్థలం పట్టాలు ఇచ్చారు. . గత 17 సంవత్సరాలుగా సిపిఎం ఆధ్వర్యంలో ఈ ఇంటి స్థలాలు ఇవ్వాలని నిరంతరం పోరాటం చేస్తున్నామని అందులో భాగంగానే 2022 నవంబర్ లో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున లబ్ధిదారులతో కలిసి ధర్నా చేసిన సందర్భంగా రామోజీ యాజమాన్యం సర్వే నెంబర్ 189, 203లో ఇంటి స్థలాల కోసం కేటాయించిన భూమిని తమకు కేటాయిస్తే వేరే సర్వే నెంబర్లలో ఇంటి స్థలాల కోసం 25 ఎకరాల అసైన్డ్ భూమిని రైతుల నుంచి కొనుగోలు చేయడానికి అవసరమైన నష్టపరిహారాన్ని చెల్లిస్తామని రామోజీ వారు అప్పుడున్న కలెక్టర్ గారికి దరఖాస్తు చేసుకున్నారు. రామోజీ యాజమాన్యం, ప్రభుత్వ అధికారులు వెంటనే లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీ నేటి వరకు అటువంటి ప్రయత్నాలు ఏవి జరగడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే లబ్ధిదారులకు కేటాయించిన సర్వే నెంబర్లలోనే ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. నిరుపేదలైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వమే ఐదు లక్షల రూపాయల నిధులను ఇవ్వాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తక్షణమే మంగళవారం రామోజీ యాజమాన్యాన్ని పిలిపించి ఆర్డీవో సమక్షంలో లబ్ధిదారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి సామెల్, మండల కార్యదర్శి సిహెచ్ బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పంది జగన్, మండల కమిటీ సభ్యులు సిహెచ్ నర్సింహ, రాయపోల్ మాజీ ఎంపిటిసి నీరుడు బిక్షపతి, సిపిఎం నాయకులు గూడెం అశోక్, కరుణాకర్ రెడ్డి, పి.యాదయ్య, పి.స్వామి, పెర్క యాదయ్య, పంది రఘు, అచ్చన రాములు సిహెచ్ యాదయ్య, పి.దనేశ్వర్ , మస్కు చరణ్, మద్దెల శ్రీకాంత్, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 17చింతపల్లి మండల కేంద్రము లోని సాయి రాఘవేంద్ర ఫంక్షన్ లో జరిగిన ఎలిమినేటి సైదులు సంతోష గార్ల కూతురు శేశ్విత కుమారులు చరణ్, మణికంఠ నూతన పట్టు వస్త్రాలంకణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిమర్ల కృష్ణ యాదవ్,మాచర్ల శ్రీశైలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు.








తుర్కయంజాల్,సూర్య టుడే : తుర్కయంజాల్ లోని శ్రీరామ్ నగర్ కాలనీ లో ని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ స్థాపించి 15సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పాఠశాల యాజమాన్యం 15 వ వార్షికోత్సవాన్ని పాఠశాల డైరెక్టర్ బోనగిరి భవిత ఆధ్వర్యంలో మన్నెగూడ లోని జేఎంఆర్ గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్మల్ రెడ్డి రాం రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాం రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణ కలిగి బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని తెలియజేశారు. విద్య సంపూర్ణ పౌరునిగా ఎదగడానికి దోహద పడుతుందన్నారు. విలువలతో కూడిన జీవితాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ విద్యార్థులు విద్యదశ నుంచే క్రమశిక్షణతో ఉండా లన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారన్నారు. వి ద్యార్థినులు తల్లిదం డ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. పేద మధ్యతరగతి పిల్లలకు దృష్టిలో ఉంచుకొని ఫీజులో వెసులుబాటు ఉండేలా యజమాన్యం నిర్ణయించాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన పలు కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకు న్నాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ రాజు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మాశివకుమార్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మమంగమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండ్ల పల్లి ధన్ రాజ్ గౌడ్, విజయ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నిర్వాహకులు బోనగిరి కరుణ్ కుమార్, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

**-ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ**
**-చెట్లు నాటే కార్యక్రమం విజయవంతం**
**-యాచారంలో కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలు**



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 17):. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పాచ్య భాష, సొసైటీ చైర్మన్ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదినం పురస్కరించుకొని యాచారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే ఆయన జన్మదిన శుభ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చెట్లు నాటడం జరిగింది. కేక్ కట్ చేసి ఘనంగా ఆయన జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ నాయకుడు, పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవలను గుర్తు చేసుకున్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవి. కానీ మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రతి బిఆర్ యస్ కార్యకర్తలు పార్టీ బలోపేతంపై కృషి చేయాలని కోరారు. కెసిఆర్ దేశానికి ఆదర్శమని తెలియజేశారు. ఆయన నిరంతరం ప్రజల కోసం పనిచేసే నాయకుడని గుర్తించారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ ఓరుగంటి యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ రాజ్ నాయక్, మాజీ సర్పంచ్ మారోజు కలమ్మ శ్రీనివాస్, మాల మానాడు అధ్యక్షుడు చిక్కుడు గుండాలు, మాజీ ఎంపిటిసి లిక్కి నర్సింహారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బీమ్ యాదవ్, కల్లూరు శివ, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్, ఐ వి ఎస్ రెడ్డి, జోగు అంజయ్య, కడారి శ్రీశైలం, పంది సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి18తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రాష్ట్ర జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఇబ్రహీంపట్నం కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డికిషన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు.
ప్రాంత అభివృద్ధి, అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాక్షించారు.
భగవంతుడి ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, మాజీ ఎంపీపీ కృపేష్, ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఏనుగు భరత్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు బూడిద రాం రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, చీరల రమేష్, కర్నాటి రమేష్ గౌడ్, కొత్త కిషన్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు అల్వాల వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు జేర్కొని రాజు, బీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీష్, బీఆర్ఎస్వి మున్సిపల్ అధ్యక్షుడు శివసాయి, మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్ కుమార్, నాయకులు వంగేటి లక్ష్మా రెడ్డి, ఆకుల యాదగిరి, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి రైతు వేదిక వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే రాష్ట్రం అభివృద్ధి

పేద ప్రజల పాలిట దేవుడు కేసీఆర్.

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి.





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 17
బంగారు తెలంగాణ నిర్మాత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డిఅన్నారు.సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసిఆర్ పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆదేశానుసారం చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలో ముఖ్య అతిథిగా ఆయన హాజరై కేకు కటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేసీఆర్ ప్రజల ఆశిస్సులతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల కోరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసారని ఆయన గుర్తు చేశారు.కేసీఆర్ తోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని ఆయన తెలిపారు.పేద ప్రజల పాలిట దేవుడు కేసీఆర్ అని, ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయలేదని ఆయన అన్నారు.బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు,పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్య నాయక్,బిఆర్ఎస్ నాయకులు ఉజిని విద్య సాగర్ రావు, బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్, బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కొప్పుల బాలమణి,బిఆర్ఎస్ నాయకులు కుంభం శ్రీశైలం,నాదిరి శ్రీశైలం,ఎదుళ్ల గిరిబాబు,దండేటికార్ ప్రసాద్,వంకుడావత్ బాల్ సింగ్ నాయక్,దండేటికార్ మోహన్,చందర్ నాయక్,బొరిగం బాలకృష్ణ,యం.డి ఖాలేద్,నల్ల శంకర్,ఎర్ర వెంకటయ్య, ఉప్పల యాదయ్య,ఆరెకంటి జంగయ్య,జక్కుల వెంకటయ్య, వరికుప్పల కృష్ణ,జర్పుల రాజు,తంగేళ్ల శ్రీనివాస్,సిమర్ల కృష్ణ శ్రీను యాదవ్,మాచర్ల శ్రీశైలం,పరమేష్,కుర్మేటి వెంకటేష్,ఐతమోని ధన్ రాజ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కేసీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న శ్రీ లక్ష్మి నరసింహ కాలనీవాసులు



చండూర్ ఫిబ్రవరి 17 (సూర్య టుడే):
పుల్లెంల గ్రామానికి చెందిన మనుపాటి యాదగిరి నిన్న మొన్నటి వరకు మనతో కలిసి మెలిసి ఉన్నటువంటి మిత్రుడు ఆత్మహత్య చేసుకొని చనిపోవడం బాధాకరం. ఆయన కుటుంబ ఆర్థిక స్థితిగతులు తెలిసిన కాలనీ వాసులు ఆ కుటుంబానికి అండగా 10,000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది (ఒక క్వింటల్ బియ్యం, 15కేజీ ల మంచి నూనె ) అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి చిరంజీవి, బద్దుల లచ్చయ్య, బద్దుల వెంకన్న, పగిడిమర్రి బిక్షం, బద్దుల సత్తి, బద్దల రవి, బద్దుల రాజు, బద్దుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి17: కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకనేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

**కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు**

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు

తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు.

ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచా రన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకా లుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

# ప్రజావాణి ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

## కలెక్టర్ కార్యాలయం ప్రజావాణికి (64) ఫిర్యాదులు



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 17 ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు
పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులనుఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన
ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతోకలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసంనిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలనిఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలనజరుపుతూ పరిష్కరించాలని అధికారులనుఆదేశించారు.రెవెన్యూ శాఖ41, ఇతర శాఖలకు 23, మొత్తం 64 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కలెక్టర్మాట్లాడుతూ రానున్న వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా నీటి ఎద్దడి ఏర్పకుండా
ముందస్తు చర్యలు చేపట్టాలని, పైప్ లైన్లు మరమ్మత్తులు చేయించి నీటిఎద్దడిని నివారించాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సమస్యలు ఎక్కడఉత్పన్నమవుతాయో గుర్తించి పరిష్కారానికి



తీసుకోవాల్సిన జాగ్రత్తల పైవెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. లీకేజీ మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిపైదృష్టి పెట్టి ఎక్కడ త్రాగునీటి సరఫరాలో సమస్యలు రాకుండా చూడాలనిఅధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ పరిధిలో మండల మున్సిపల్ పరిధిలోఅధికారులు సమన్వయంతో పనిచేసే రాబోయే వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులుకలగకుండా ప్రణాళిక బద్ధంగా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా నీటి పంపులు,మోటర్లు, వాల్స్ లు పైపులకు సంబంధించి మరమ్మతులు చేపట్టాలని అధికారులనుఆదేశించారు. ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో ఆయా గ్రామాలు నీటి సరఫరా అధికారులుసందర్శించి అందుకు కావలసిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు.
నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో గ్రౌండింగ్అయిన పనులు పెండింగులో ఉంటే వెంటనే పూర్తి చేయాలని అధికారు లకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటె ండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

# ఊరే రాములు స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సీఐ నవీన్ కుమార్

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 17
ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వూరే రాములు (రాష్ట్రపతి) స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను సోమవారం నాడు నాంపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, చింతపల్లి సబ్ ఇన్స్పెక్టర్ భీమనమోని యాదయ్య ప్రారంభించారు. అనంతరం ఎస్సై, సీఐ క్రీడాకారులతో క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు.
ఈ సందర్భంగా సి ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు జాతీయ భావాన్ని పెంపొందిస్తాయని, క్రీడలు మానసికల్లాసాన్ని కలిగి స్తాయన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వల్ల స్నేహ బంధాలు పెరిగి, ఆరోగ్యంగా ఉంటారని గెలుపోటములు సహజమని, నిరుత్సాహపడకుండా మళ్లీ ఆడి గెలిచేందుకు కృషి చేయా లన్నారు. ఈ టోర్నీలో 22 టీములు



పాల్గొంటున్నాయని విజేతలకు
మొదటి బహుమతి 50,000/-, రెండవ బహుమతి 30,000/-, 1.టోర్నమెంట్ లో హ్యాట్రిక్ వికెట్ తీసిన వారికి 1000/- బహుమతి, 2. టోర్నమెంట్ లో హ్యాట్రిక్ సిక్స్ కొట్టిన వారికి 1000/- బహుమతి, 3. గ్రౌండ్ బయట సిక్స్ ను క్యాచ్ పట్టిన ఆడియన్స్



కు 501/-. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ దాత పుల్కరం శేఖర్ 3333/- బహుమతి గా అందజేస్తామని ఎం సి సి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంసిసి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజ,లు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.


## సంపాదకీయం

# కులగణన సర్వేతో ప్రభుత్వం అభాసుపాలు !

ప్రధాని మోడీ బిసి కాదు..ఆయన కులం తరవాత బిసిలో చేరింది...అందుకే మోడీ బిసి అయ్యారు. అందువల్ల ముందునుంచీ ప్రధాని మోడీ బిసి కాదు...ఈ విసయాన్ని ఇటీవల సిఎం రేవంత్ రెడ్డి ప్రస్తావిస్తూ.. అసలు మోడీ బిసియే కాదని సెలవిచ్చారు. ఇప్పుడు మోడీ బిసి అయినంత మాత్రన ఒరిగేదేమీ లేదు. కానందువల్ల వచ్చే నష్టం కూడా లేదు. బిసి కులగణన సందర్భంగా జరుగుతన్న విమర్శలకు సమాధానం ఇచ్చే క్రమంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. నిజానికి రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలే అస్థిరతకు కారణం అవుతాయి. తనకు రాజకీయల లబ్ది జరుగుతుందని భావించే సిఎం రేవం÷- ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందులో సందేహం లేదు. దీనిని బిజెపి నేతలు సభజంగానే తిప్పికొట్టారు. సిఎం రేవంత్‌పైనా విరుచుకు పడ్డారు. రాహుల్ కులమేంటో చెప్పాలన్న డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రజలకు మేలుచేసేవి ఎంతమాత్రం కాదు. రెచ్చొగట్టే వ్యాఖ్యలతో రాజకీయాలను కలుషితం చేయరాదు. రాజకీయ నాయకులు అసలు విషయం మరచి, పాలనను మరచి ఇలాంటి వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తూ ఉంటారు. నిజానికి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 మాసాలు అవుతోంది. ఈ కాలంలో ఎన్ని మంచి పనులు చేశామో, ఎన్ని చేయలేకపోయామో ఆత్మవిమర్శల చేసు కోవాల్సి ఉంది. అలాగే కులగణనతో జరిగే లాభం అంతకన్నా లేదు. ఎందుకంటే కులగణనతో బిసి రిజర్వేషన్లు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. అసెంబ్లీలో కులగణన సర్వే ప్రవేశ పెట్టిన ప్రభుత్వం ఓ రకంగా అభాసు పాలయ్యింది. అందుకే మరోమారు రీ సర్వేకు ఆదేశించింది. తొందరపడి సర్వే చేపట్టడం కేవలం రాహుల్‌ను సంతృప్తి పరచే రాజకీయ విన్యాసం తప్ప మరోటి కాదు. రాహుల్ ఆదేశాలను పాటించేందుకే ఉన్నానని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు..కనుక ఈ తతంగం అంతా అందుకోసమే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఈ క్రమంలోనే తీవ్ర విమర్శలు రావడంతో కలుగణన రీసర్వే మొదలైంది. ఈనెల 28 వరకు కులగణనలో నమోదు చేసేందుకు ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. ప్రజలు మూడంచెల విధానంలో రెండోసారి సర్వే చేస్తోంది సర్కార్. మరోవైపు రీసర్వేపైనా వి విపక్షాలు మర్శలు గుప్పిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని సర్వేలు ఎన్నిసార్లు చేసిన బూడిదలో పోసిన పన్నీరే అంటున్నాయి. తెలంగాణలో కులగణన తప్పుల తడక అంటూ విపక్షాలు, బీసీ , ఎస్సీ ఎస్టీ సంఘాల నుంచి విమర్శలు రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం రీ సర్వే చేపట్టింది. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారంతా ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరుతున్నారు. రెండోసారి సర్వేకోసం మూడంచెల విధానాన్ని అధికారులు అమలు చేస్తున్నారు. ఆన్‌లైన్ తో పాటు ఆఫ్ లైన్‌లోనూ వివరాలు సేకరిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తుందని తెలిపారు. ఫోన్ చేసిన వారి ఇళ్లకి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేసుకుంటున్నారు. కులగణనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏకంగా బీసీ కమిషన్ రంగంలోకి దిగింది. గతంలో నిర్వహించిన సర్వేలో మొత్తం కోటి 15లక్షల కుటుంబాలకు గాను కోటి12 లక్షల కుటుంబాలు సర్వేలో పాల్గొన్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. కులగణనలో పాల్గనని 3లక్షల 56వేల మంది కోసం రెండోసారి సర్వేకు అవకాశం కల్పించింది. మొత్తంగా సర్వే అభాసు పాలయ్యింది. పరస్పర విమర్శలు మిగిలాయి. మోడీ కులంతో పాటు, రాహుల్ కులం గురించి కూడా విమర్శలు రావడం చూస్తున్నాం. ఇకపోతే పాలనా పగ్గాలు చేపట్టిన తరవాత కాంగ్రెస్ పెద్దలను ప్రసన్నం చేసుకోవడంలోనే రేవంత్ రెడ్డి కాలం గడిచి పోతోంది. ఢిల్లీ ప్రదక్షిణలకే సమయం సరిపోవడం లేదు. ఢిల్లీ నేతలు కూడా తరచూ తిప్పించుకునే పనిని మానడం లేదు. ఇకపోతే మంత్రులు ఎవరికి వారు యమునాతీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. సిఎం రేవంత్ రెడ్డి పరిస్థితి దినదినగండంగా ఉంది. స్పష్టమైన పనులు చేపట్టలేదు. పాలనలో దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ముద్ర పాలనపై ఇంకా పడలేదు. ఎందుకంటే కాంగ్రెస్ 15 నెలల పాలనలో ఏం జరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. కనీసం రేషన్ కార్డుల సంస్కరణలు జరగేలదు. కిలో బియ్యం ధరలను పెంచలేదు. ఖర్చులను తగ్గించుకోవడం లేదు. రాజకీయ విమర్శలు, ప్రతి విమర్శలతో ప్రజలను ఎంతోకాలం నమ్మించలేమని కాంగ్రెస్ నేతలు తెలుసుకుంటే మంచిది. బిసి కులగణన లాంటిది హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం అభాసుపాలవుతోంది. రైతురుణ మాఫీ వల్ల లాభం కన్నా విమర్శలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేరలేదు. రైతు రుణ మాఫీ చేసి కూడా విమర్శలు ఎదుర్కొంటున్నారు. రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు సక్రమంగా జరగలేదు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా నేతల్లో స్పష్టత లేదు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే సాధ్యమా అన్నది ఆలోచన చేయడం లేదు. పేదలకే రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు అన్న ధృడవైఖరి కొరవడింది..మొత్తం మీద రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆశించిన మేర పనిచేయడం లేదన్న అభిప్రాయం వ్యాపిస్తోంది. ఈ వ్యతిరేక భావనను మొగ్గలోనే తొలగించని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అప్రతిష్ఠపాలవుతుంది. కేంద్రంలోని కాంగ్రెస్ అధిష్టానం కూడా స్పష్టమైన నిర్ణయాలు ప్రకటించాలి. అదేపనిగా నేతలను ఢిల్లీకి పిలించుకుని కాలక్షేపం చేసే ప్రయత్నాలు మానుకోవాలి.

# రాష్ట్ర కాంగ్రెస్‌లో అయోమయ పరిస్థితులు ?

## దీపాదాస్ మున్షీ మార్పు దేనికి సంకేతం- మీనాక్షి నటరాజన్ నియామకం కలిసి వచ్చేనా





హైదరాబాద్,ఫిబ్రవరి17

తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులను ఏకతాటిపైకి తేవడం, ప్రభుత్వంతో సమన్వయం చేయడంలో కాంగ్రెస్ వ్యవహారాల రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. ఆమె పెద్దగా ప్రభావం చూపలేకపోయార. అలాగే పార్టీ శ్రేణులు కలసి నడిచేలా చేయలేకపోయారన్న అపవాదు ఉంది. ఈ క్రమంలో అనూహ్యంగా అమెను మార్చారు. ఆమె స్థానంలో మీనాక్షి నటరాజన్ ను నియిమించారు. నిజానికి ఇది ఊహించని పరిణామం. ఇకపోతే బిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతిలో మునిగిందంటూ విమర్శలు చేస్తున్న సిఎం రేంవత్ , మంత్రులు తమ హయాంలో జరుగుతున్న అవినీతి గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. అందకే అవినీతి విషయంలో కూడా ప్రభుత్వంపై విమర్శలు మొదలయ్యాయి. కొంత మంది మంత్రులు ఒంటెద్దు పోకడలతో ఉన్నారు. ఇలాంటి వారిని మందలించి దారికితేవడంలో దీపాదాస్ మున్షీ విఫలం అయ్యారు. అలాగే ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని కొందరు శాసనసభ్యులు వాపోతున్నారు. వారు ప్రత్యేకంగా గ్రూప్ మీటింగ్‌లు పెట్టుకుంటున్నారు. ఎమ్మెల్యేల లో నెలకొన్న ఈ భావన అసంతృప్తికి దారి తీయకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మేల్కొనడం మంచిది. అందుకే ముందుగా దీపాదాస్‌పై వేటు పడిందన్న విమర్శా ఉంది. పార్టీ ఫండ్ కోసం తెలంగాణపై ఆధారపడుతున్న కాంగ్రెస్ అధిష్ఠానం ప్రభుత్వ పనితీరు మెరుగుకు మార్గదర్శనం చేయలేని పరిస్థితిలో ఉంది. కర్ణాటక కాంగ్రెస్ నాయకులు చేతులెత్తేయడంతో ప్రతి అవసరానికీ కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణపై ఆధారపడుతోంది. ఈ కారణంగా ప్రభుత్వంలో అవినీతి పెరగడానికి ఆస్కారం ఏర్పడుతోంది. ఈ క్రమంలోనే పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మార్చడం ద్వారా కాంగ్రెస్ అధిష్ఠానం వ్యతిరేక సందేశం ఇచ్చిందని అంటున్నా రు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారి ష్టాలను అధిగమించలేదన్న భావన విస్తృతంగా ఉంది. ఈ కారణంగా ఎన్నికల ఫలితాల తర్వాత డీలా పడిపోయిన భారత రాష్ట్ర సమితిలో భవిష్య త్తుపై ఆశలు చిగురిస్తున్నాయి. మరోవైపు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడే ప్రమాదం పొంచి ఉండటం కూడా రేవంత్ సర్కార్‌కు సవాలు కానుంది. సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పును ఇస్తుందో అన్న ఆసక్తి నెలకొంది. తమకు అనుకూలంగా తీర్పు వస్తుందన్న భరోసాలో బిఆర్‌ఎస్ ఉంది. సుప్రీం తీర్పు వల్ల ఉప ఎన్నికలు వస్తే ఫలితం ఎలా ఉంటుందోనన్న బెంగ పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలలో ఉంది. ఈ కారణంగా వారిలో కొందరు సొంతగూటికి చేరే ఆలోచన చేస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

ఇదే జరిగితే రేవంత్ సర్కార్‌కు నైతికంగా దెబ్బ తినగలదు.. కేటిఆర్ పదేపదే చెబుతున్నట్లుగా ప్రజలు బిఆర్‌ఎస్ పాలనకోసం ఎదురుచూడడం లేదుగానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై మాత్రం పెదవి విరుస్తున్నారు.

# ఢిల్లీ పరిసరాల్లో స్వల్ప ప్రకంపనలు

## రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు- అప్రమత్తంగా ఉండాలని ప్రధాని మోడీ హెచ్చరిక




న్యూఢిల్లీ,ఫిబ్రవరి17దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు పలు పరిసర ప్రాంతాల్లో సోమవారం భూకంపం సంభవించింది. తెల్లవారుజామున 5.30 గంటల ప్రాంతంలో ప్రకంపనలు చోటుచేసుకోవడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. తెల్లవారుజాము కొద్ది సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో భయాందోళనలకు గురైన ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. రిక్టర్ స్కేల్ పై భూకంపం తీవ్రత 4.0 గా నమోదు అయింది.


ఢిల్లీతోపాటు నోయిడా, గురుగాం ప్రాంతాల్లో భూప్రకంపనలు సంభవించాయి.

దేశ రాజధాని ఢిల్లీలో స్వల్ప భూప్రంకపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ ఎక్స్ వేదికగా తెలిపింది. భూకంప కేంద్రం లోతు కేవలం 5 కిలోమీటర్లు మాత్రమేనని స్పష్టం చేసింది. కొన్ని సెకన్ల పాటు మాత్రమే భూమి కంపించడంతో భయాందోళనలకు గురైన జనం ఇళ్లలోంచి బయటకు పరుగులు తీశారు. మంచం నుండి కిటికీ వరకు ప్రతిదీ కదలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. దిల్లీ, నోయిడా, గురుగ్రామ్ ప్రాంతాల్లో కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 4.0గా నమోదైంది. ధౌలా కాన్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ కాలేజీ సమీపంలో 5 కిలోమీటర్ల భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రకంపనలు సంభవించిన సమయంలో భారీ శబ్దం వినిపించడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి, ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు. ఢిల్లీలో సంభవించిన భూకంపంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. మళ్లీ భూప్రకంపనలు వచ్చే అవకాశం ఉందని... అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని, ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. భద్రతా చర్యలు పాటించాలని, పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పోస్టు చేశారు 'దిల్లీ, పరిసర ప్రాంతాల్లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలి. భద్రతా చర్యలు పాటించాలి. మళ్లీ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలి. పరిస్థితులను అధికారులు సునిశితంగా పరిశీలిస్తున్నారని ప్రధాని మోదీ వెల్లడించారు.

# పెద్దగట్టు జాతరతో ట్రాఫిక్ ఆంక్షలు

## హైదరాబాద్-విజయవాడ మధ్య దారి మళ్లింపులు

హైదరాబాద్,ఫిబ్రవరి17 హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి మధ్య రాకపోకల సాగిస్తున్న వారు ట్రాఫిక్ హెచ్చరికలు గమనించి పోవాల్సి ఉంది. ఎందుకంటే హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. లింగమంతుల స్వామి జాతర ఐదు రోజులపాటు జరిగనుంది.. ఈ జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. తెలంగాణలో పెద్దగట్టు జాతరగా ప్రసిద్ధికెక్కిన లింగమంతుల స్వామి జాతర ప్రారంభమైంది. రాష్ట్రంలో మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర తరువాత రెండవ అతిపెద్ద జాతరగా దీనికి పేరుంది. యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి జాతర ఆదివారం అర్ధ రాత్రి కేసరం నుంచి పెద్దగట్టు దేవరపెట్టే రాకతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఐదు రోజులపాటు జరగనున్న జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలి వస్తారు. భక్తులు గజ్జెల లాగులు ధరించి, కత్తులు, కటర్లు, డప్పు వాయిద్యాలతో గుట్ట పైకి చేరుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.. దీంతో జాతర జనసంద్రమైంది.. కాగా..



సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర సందర్భంగా హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై పోలీసులు ఆంక్షలు విధించారు. జాతరకు వచ్చే భక్తులు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు జాతీయ రహదారిపై ఆంక్షలు విధించారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను నార్కెట్‌పల్లి, నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ మీదుగా విజయవాడకు మళ్లిస్తున్నారు. అలాగే, విజయవాడ నుంచి వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్లిస్తున్నారు..

సూర్య
తెలుగు దిన పత్రిక
మంగళవారం18 ఫిబ్రవరి 2025




## గుడ్ న్యూస్.. తగ్గనున్న వంట నూనెల ధరలు




అయితే వీటి ధరలు ఎప్పుడు తగ్గే అవకాశం ఉంది. ఏంటనే విషయాలను ఇక్కడ చూద్దాం. విదేశీ మార్కెట్లలో నూనె గింజల ధరలు పెరిగినప్పటికీ, దేశీయ మార్కెట్లో పలు రకాల నూనె గింజల ధరలు తగ్గిపోయాయి. శుక్రవారం, దేశీయ మార్కెట్లో దాదాపు అన్ని నూనె గింజల ధరలు పెరిగాయి. కానీ వీటి పంట ఉత్పత్తులు మాత్రం కనీస మద్దతు ధర (%మీఎస్పీ%) కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతున్నాయి. దిగుమతిదారులు దిగుమతి చేసుకున్న సోయాబీన్ డీగమ్ ఆయిల్‌ను దిగుమతి ఖర్చు కంటే 4-5 శాతం తక్కువ ధరకు అమ్ముతున్నారు. ఇది నిధుల సమస్యల కారణంగా జరుగుతుందని చెబుతున్నారు.


**తగ్గిన ధరలు..**

సోయాబీన్ కనీస మద్దతు ధర క్వింటాలుకు రూ. 4,892గా ఉంది. కానీ స్పాట్ మార్కెట్‌లో ఈ ధర 15-18 శాతం తక్కువగా, అంటే క్వింటాలుకు దాదాపు రూ. 4,000కి సేల్ చేస్తున్నారు. మరోవైపు పొద్దుతిరుగుడు పంట %మీఎస్పీ% కంటే 20 శాతం తక్కువ ధరకు అమ్ముడవుతోంది. వేరుశనగ పంట కూడా %మీఎస్పీ% కంటే 22-23 శాతం తక్కువ ధరకు సేల్ చేస్తున్నారు. అయితే ఆవాల విషయంలో పరిస్థితి కొంత మెరుగ్గా ఉంది. మార్కెట్ డిమాండ్, సరఫరా నియమం ప్రకారం ఈ వ్యాపారం కొనసాగుతోందని అంటున్నారు.

**వీటి రేట్లు మాత్రం..**

మరోవైపు గత మూడు రోజుల్లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి ధరను రూ. 225 పెంచింది. స్పాట్ ధరల్లో బలం ఉన్నప్పటికీ, పత్తి గింజల కేక్ ధరలు గురువారం ఫ్యూచర్స్ ట్రేడ్‌లో దాదాపు అర శాతం తగ్గాయి. నేడు దాదాపు ఒక శాతం తగ్గాయి. హర్యానా, పంజాబ్‌లలో పత్తి విత్తనాల ధరలు ఎక్కువగా ఉన్నందున వీటి ధరలు తగ్గలేదు. ఈ క్రమంలో ప్రస్తుతం దేశీయ మార్కెట్లో నూనె గింజల ధరలు పెరిగినా, పంట ఉత్పత్తులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు అమ్ముడవుతున్నట్లు కనిపిస్తుంది. ఇది రైతులు ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వంట నూనె ధరలు తగ్గుతాయా లేదా అనే ప్రశ్న వస్తుంది.

## నిధుల ఉపసంహరణపై ఆర్‌బీఐ ఆంక్షలు.. ఇబ్బంది పడుతున్న కస్టమర్లు




భారతీయ రిజర్వ్ బ్యాంక్ అకస్మాత్తుగా ఓ బ్యాంకు నిధుల ఉపసంహరణపై ఆంక్షలు విధించింది. దీంతో ఈ బ్యాంక్ కస్టమర్లు భయాందోళన చెందుతున్నారు. అసలు ఏం జరిగిందనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. నిధుల ఉపసంహరణపై ఆర్‌బీఐ ఆంక్షలు.. ఇబ్బంది పడుతున్న కస్టమర్లుదేశంలోని బ్యాంకింగ్ రంగంలో కొన్ని సందర్భాల్లో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటాయి. ఇవి సాధారణ ప్రజలకు ఆందోళన కలిగిస్తాయి. ఇప్పుడు కూడా అలాంటిదే జరిగింది. ఎందుకంటే ముంబైకి చెందిన న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ కస్టమర్లు కూడా ఇలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ఈ బ్యాంకుపై అనేక కఠినమైన ఆంక్షలు విధించింది. దీంతో కస్టమర్లు తమ సొంత డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతి లేదని ప్రకటించారు. అయితే ఈ ఆంక్షలు ఎందుకు విధించారు, ఎంటనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

**డిపాజిట్ ఇన్సూరెన్స్ పథకం..**

రూల్స్ ప్రకారం న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇకపై కొత్త రుణాలు ఇవ్వడం, పాత రుణాలను పునరుద్ధరించడం, కొత్త డిపాజిట్లను అంగీకరించడం వంటి కార్యకలాపాలను కొనసాగించలేరు. బ్యాంకు ఆర్థిక స్థితి, పర్యవేక్షణ సమస్యలను పరిగణనలోకి తీసుకుని ఈ చర్యలు తీసుకున్నారు.

బ్యాంకు ద్రవ్యత పరిస్థితి సంతృప్తికరంగా లేకపోవడం వల్ల డిపాజిటర్ల డబ్బు ప్రమాదంలో పడినట్లుతెలిపింది.

## బ్రియాన్ బెన్నెట్ అద్భుతమైన సెంచరీ



హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో 21 ఏళ్ల యువ ఆటగాడు ప్రపంచం మొత్తాన్ని ఆశ్చర్యపోయేలా చేశాడు. అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి.. తన జట్టుకు మంచి విజయాన్ని అందించాడు. ఆ ఆటగాడు మరెవరో కాదు.. బ్రియాన్ బెన్నెట్. ఈ జింబాబ్వే యువ ఓపెనర్.. ఐర్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అద్భుత సెంచరీ సాధించాడు. బెన్నెట్ తన బ్యాట్‌తో ఏకంగా 169 పరుగులు చేశాడు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో జింబాబ్వే 299 పరుగులు చేసింది. 103 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించాడు బెన్నెట్. బెన్నెట్ తన ఇన్నింగ్స్‌లో 3 సిక్సర్లు, 20 ఫోర్లు బాదేశాడు. అంటే అతడు తన ఇన్నింగ్స్‌లో బౌండరీల రూపంలోనే 98 పరుగులు చేశాడు.

బెన్నెట్ ఒక్కడే కాదు.. కెప్టెన్ క్రెయిగ్ ఎర్విన్ కూడా అర్ధ సెంచరీ సాధించాడు. అతడు 61 బంతుల్లో 66 పరుగులు చేశాడు. జింబాబ్వే మిడిల్ ఆర్డర్ మాత్రం విఫలమైంది. సికందర్ రాజా 8 పరుగులు చేయగా, మాధవీరే కూడా 8 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అయితే ఎర్విన్, బెన్నెట్ కారణంగా జింబాబ్వే 299 పరుగుల గౌరవ ప్రదమైన స్కోర్ చేయగలిగింది.

ఐర్లాండ్‌పై బ్రియాన్ బెన్నెట్ 169 పరుగులు చేసి అరుదైన రికార్డు సృష్టించాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ వన్డేలో 150 కంటే ఎక్కువ పరుగులు చేసిన అతి పిన్న వయస్కుడైన జింబాబ్వే ఆటగాడిగా నిలిచాడు. ఈ ప్రపంచ రికార్డు ఇంతకముందు పాల్ స్టిర్లింగ్ పేరిట ఉంది. ఈ ఐరిష్ ఆటగాడు కేవలం 20 సంవత్సరాల 4 రోజుల వయసులో 150 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. దీంతో ఇప్పుడు ఆ రికార్డును బెన్నెట్ బద్దలు కొట్టాడు. జింబాబ్వే తరపున వన్డే సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా కూడా బ్రియాన్ బెన్నెట్ సాధించాడు. ఈ ఆటగాడు 21 సంవత్సరాల 96 రోజుల వయసులో సెంచరీ కొట్టాడు.

## భారత క్రికెటర్లతో ఫ్రెండ్లీగా ఉండొద్దు

**పాక్ మాజీ వికెట్ కీపర్ మొయిన్ ఖాన్**



భారత క్రికెటర్లతో ఫ్రెండ్లీగా ఉండవద్దని తమ క్రికెటర్లకు పాకిస్థాన్ దేశ మాజీ ప్లేయర్ చెబుతున్నాడు. ప్లేయర్ల పట్ల గౌరవం ఉంటే మంచిదే అని, అది ఫీల్డులో చూపించాల్సిన అవసరం లేదని పాక్ మాజీ వికెట్ కీపర్ మొయిన్ ఖాన్ అభిప్రాయ పడ్డాడు. భారత్ తో మ్యాచ్ లో ఎలా వ్యవహరించాలో మొయిన్ ఖాన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో తెలిపాడు. మైదానంలో భారత ఆటగాళ్లతో అంత కలివిడిగా ఉండాల్సిన అవసరం లేదని, అలా ఉంటే అది బలహీనతగా ప్రొజెక్టు అవుతుందని పేర్కొన్నాడు. భారత జట్టుతో తాము ఎన్నో మ్యాచ్ లను ఆడామని, ద్వైపాక్షిక సిరీస్ లు కూడా ఆడిన మైదానంలో ఫ్రెండ్లీగా ఎప్పుడు లేమని మొయిన్ ఖాన్ గుర్తు చేశాడు. తమ జనరేషన్లో చాలా దిగ్గజాలు భారత జట్టులో ఉండేవారని, వారితో ఆడినప్పుడు కేవలం ప్రత్యర్థులుగానే ట్రీట్ చేసేవాళ్లమని తెలిపాడు. అయితే ఇప్పుడు జరుగుతున్న భారత్, పాక్ మ్యాచ్ ల్లో ఫ్రెండ్లీనెస్ ఓవర్ అయిందని విమర్శించాడు. భారత ఆటగాళ్లు క్రీజులోకి రాగానే, వాళ్ల బ్యాట్లను తడిమి చూడటం, స్నేహపూర్వకంగా ఉండటం సరికాదని వ్యాఖ్యానించాడు. ఇలాంటి చేష్టలను వీక్ నెస్ గా ప్రత్యర్థి టీమ్ లు భావించే అవకాశదముందని, అంతిమంగా జట్టు ప్రదర్శనపై ప్రభావం చూపించే అవకాశముందని అభిప్రాయ పడ్డాడు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ తమ దేశంలో ఆడకుండా దుబాయ్ లో ఆడుతున్న ఇండియన్ క్రికెట్ టీమ్ పై పాకిస్థాన్ లో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 1996 తర్వాత పాక్ నిర్వహిస్తున్న ఐసీసీ టోర్నీ ఇదే కావడం విశేషం. అయితే ఈ టోర్నీలో టాప్ -8 టీమ్స్ పాల్గొంటుండగా, భారత్ తప్ప మిగతా అన్ని జట్లు పాక్ లో మ్యాచ్ లు ఆడుతున్నాయి. ఐసీసీ చొరవతో హైబ్రిడ్ మోడల్లో టోర్నీలో ఆడేందుకు భారత్ ఒప్పుకుంది. దీని ప్రకారం లీగ్ మ్యాచ్ లతోపాటు నాకౌట్ మ్యాచ్ లు (ఒకవేళ చేరితే) దుబాయ్ లోనే భారత్ ఆడనుంది. తమ దేశంలో భారత్-పాక్ మ్యాచ్ ను చూద్దామని ఆశించిన పాక్ అభిమానులకు తాజా పరిణామం మింగుడు పడటం లేదు. సోషల్ మీడియా వేదికగా పలు డిమాండ్లు లేవనెత్తుతున్నారు. టోర్నీ ముగిసేవరకు భారత్ తో దూరంగా ఉండాలని, ఆటగాళ్లతో సఖ్యతగా మెలగవద్దని సూచిస్తున్నారు. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అండ్ కో తో ముచ్చట్లు, హగ్గులు పెట్టుకోవద్దని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా మీడియాతో ఓ పాక్ ఫ్యాన్ మాట్లాడిన వీడియో వైరలైంది.

## విన్నింగ్ కెప్టెన్స్ లిస్ట్? లో హిట్?మ్యాన్ చేరతాడా?

ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు జరగనుంది. పాకిస్థాన్, యూఏఈ ఆతిథ్యం ఇస్తున్నాయి. చివరిసారిగా 2017లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగింది. చాలా ఏళ్లకు జరుగుతున్న టోర్నీ గెలవడానికి 8 టీమ్‌లు పోటీ పడుతున్నాయి. ఇప్పటి వరకు 8 ఛాంపియన్స్ ట్రోఫీలు ముగిశాయి. అందులో భారత్ రెండు గెలిచింది. ఈ సారి రోహిత్ శర్మ నేతృత్వంలో కప్పు గెలిస్తే భారత్ ఖాతాలో మూడో టైటిల్ చేరుతుంది. 1998లో మొదటి ఛాంపియన్స్ ట్రోఫీని ఐసీసీ నాకౌట్‌గా పిలిచారు. ఇది బంగ్లాదేశ్‌లో జరిగింది. హాన్సీ క్రోంజే నేతృత్వంలోని దక్షిణాఫ్రికా టైటిల్ గెలిచింది. ఫైనల్లో వెస్టిండీస్‌ను ఓడించింది. 2000లో కెన్యాలో జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించి న్యూజిలాండ్ తొలి ఐసీసీ టోర్నమెంట్‌ను గెలుచుకుంది. అప్పుడు కివీస్ టీమ్ కెప్టెన్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ వ్యవహరించాడు. 2002 ఛాంపియన్స్ ట్రోఫీ ఎడిషన్ శ్రీలంకలో జరిగింది. స్పష్టమైన విజేత తేలకుండా ముగిసింది.

## తొలి రోజునే సంచలనం..



మహిళా టీ20 టోర్నీ డబ్ల్యూపీఎల్ శుక్రవారం ప్రారంభమైంది. అయితే తొలి రోజునే సంచలనం నమోదైంది. టోర్నీలో అత్యధిక ఛేదన నమోదు కావడం విశేషం. గుజరాత్ జెయింట్స్-రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్ హై స్కోరింగ్ థ్రిల్లర్ గా ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ ఐదు వికెట్లకు 202 పరుగులు చేయగా, మర ఓవర్ మిగిలి ఉండగానే ఆర్సీబీ టార్గెట్ ను ఛేదించింది. ముఖ్యంగా రిచా ఘోష్ సంచలన ఇన్నింగ్స్ తో భారీ లక్ష్యాన్ని ఉఫ్ మని ఊదేసింది. రిచా తాజా ఇన్నింగ్స్ ను భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో పోలుస్తున్నారు. ధోనీ ఆటతీరును పోలినట్లుగా రిచా ఆడుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. వైట్ బాల్ క్రికెట్ లో గొప్ప ఫినిషర్ గా ధోనీ పేరు తెచ్చుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి తను రిటైర్ అయ్యి ఆరేళ్లు గడిచినప్పటికీ, ఇప్పటికీ ధోనీకి క్రేజ్ విషయంలో ఎలాంటి ఢోకా లేదు. తాజాగా రిచా ఆటతీరును ప్రశంసిస్తూ సోషల్ మీడియాలతో తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తూ సందడి చేస్తున్నారు. మరికొందరు అభిమానులు ఒక అడుగు ముందుకు వేసి, ఇద్దరి ఆటగాళ్ల మధ్య పోలికలు ఏకరువు పెడుతున్నారు. ఇద్దరూ తూర్పు భారతానికి చెందినవాళ్లేనని, మిడిలార్డర్లో ఫినిషర్ పాత్ర పోషిస్తున్నారని పేర్కొంటున్నారు. జార?ండ్ రాజధాని రాంచీ ధోనీ స్వస్థలం కాగా, ఆ రాష్ట్రం పక్కనే ఉండే పశ్చిమ బెంగాల్లోని సిలిగురి రిచా ఘోష్ హెూమ్ టౌన్. ఇక శుక్రవారం మ్యాచ్ లో ఒక దశలో ఆర్సీబీ ఛేజ్ చేయలేదని అంతా భావించారు. ఓవర్ కు 12కు పైగా రన్ రేట్ సాధించాల్సిన దశలో రిచా బ్యాట్ ఝుళిపించింది. డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి ఆడిన తొలి మ్యాచ్ లోనే గెలుపొందింది. ఐపీఎల్లో ఆర్సీబీ అంటే తెలియని వారు ఉండరు. 2008 నుంచి ఆ జట్టు ఐపీఎల్లో ఆడుతోంది. ఆ సీజన్ నుంచే భారత స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ టీమ్ కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఒకేజట్టుకు 17 సీజన్లపాటు ఆడిన అతికొద్దిమంది ఆటగాళ్లలో కోహ్లీ ఒకడు. అయితే ఐపీఎల్లో ఆర్సీబీకి టైటిల్ మాత్రం అందని ద్రాక్షల మారిపోయింది. మూడుసార్లు ఫైనల్ కు చేరినా, ఒక్కసారి కూడా టైటిల్ సాధించలేక పోయింది.



# మరో ఘనతను దక్కించుకున్న అలియాభట్

బాలీవుడ్ క్యూట్ బ్యూటీ అలియాభట్‌కు మరో ఘనత సాధించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రతిభావంతమైన హీరోయిన్ల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్ హైప్ ఆడిటర్ తాజాగా విడుదల చేసిన నివేదికలో అలియా సెకెండ్ ప్లేస్ సొంతం చేసుకుంది. జెన్నిఫర్ లోపెజ్ వంటి అంతర్జాతీయ నాయికలను వెనక్కినెట్టి అలియా టాప్‌లో ఉండడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా అభిమానులు ఆమెను విష్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో అలియాకు ఉన్న ఫాలోయింగ్ గురించి తెలిసిందే! ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెను 8 కోట్ల మందికి పైగా ఫాలో అవుతున్నారు. ఎప్పుడూ తన సినిమా, వ్యక్తిగత విశేషాలను అలియా ఫ్యాన్స్‌తో పంచుకుంటుంటారు. ఫొటోషూట్‌లతో ఆకట్టుకుంటారు. గతేడాది కూడా టైమ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన '100 మోస్ట్ ఇన్‌ఫ్లూయెన్షియల్ పీపుల్ ఆఫ్ 2024' జాబితాలోనూ చోటు దక్కించుకుంది అలియా. గత ఏడాది ఆమె 'జిగ్రా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ చిత్రం మిశ్రమ ఫలితాలకు పరిమితమైంది. తాజాగా అలియాకు సంబంధించిన వార్తలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ప్రభాస్, హనురాఘవపూడి కాంబినేషన్‌లో రానున్న ఫౌజీ సినిమాలో అలియా యువరాణి పాత్రలో కనిపించనున్నట్లు టాక్

# ఆర్‌సీ16ని నెక్ట్‌లెవల్‌కు తీసుకెళ్తున్న బుచ్చిబాబు



అగ్ర హీరో రామ్‌చరణ్‌కి ఇమిడియట్‌గా హిట్ కావాలి. దర్శకుడు బుచ్చిబాబు సాన ద్వితీయ విఘ్నాన్ని అధిగమిం చాలి. అందుకే వారిద్దరికీ 'ఆర్‌సి 16'(వర్కింగ్ టైటిల్) కీలకం. ప్రీప్రొడక్షన్ నుంచే ఈ సినిమాపై బుచ్చిబాబు ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి కారణం అదే. క్రీడా నేపథ్యంలో సాగే పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నది. తాజాగా ఈ సినిమా కథకు సంబంధించిన ఓ ఆసక్తికం`మైన వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నది. ఈ సినిమాలో ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉంటుందట. ఈ ఎపిసోడ్ సినిమాలో కీ రోల్ పోషిస్తుందని టాక్. అందుకే ఈ ఎపిసోడ్‌ని ఎమోషనల్‌గా ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. రీసెంట్‌గా విడుదలైన రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్'లోనూ ఓ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఉన్న విషయం తెలిసిందే. ఆ ఎపిసోడ్‌పై ఆడియన్స్‌లో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ 'ఆర్‌సి 16' ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని మాత్రం నెక్ట్స్ లెవల్‌లో ప్లాన్ చేశారట బుచ్చిబాబు. నెక్ట్స్ షెడ్యూల్‌లో ఈ బిగ్ ఎపిసోడ్‌ని చిత్రీకరిస్తారని సమాచారం. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో శివరాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, మైత్రీమూవీమేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ కలిసి ఈ చిత్రాన్ని

# రెడ్ చీరలో అదరగొడుతున్న దేత్తడి హారిక..



దేత్తడి హారిక.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. యూట్యూబ్ స్టార్ గా తెలుగు రాష్ట్రాల్లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. తెలంగాణ యాసలో మాట్లాడుతూ.. యూట్యూబ్ లో అందరికీ ఇచ్చిపడేసే వీడియోలతో నెట్టింట బాగా పాపులర్ దేత్తడి హారిక. సోషల్ మీడియా ద్వారా వచ్చిన క్రేజ్ తో ఈ చిన్నది బిగ్ బాస్ గేమ్ షోలో అవకాశం అందుకుంది. నాగార్జున హోస్ట్ గా చేసిన బిగ్ బాస్ సీజన్ 4లో కంటెస్టెంట్ గా పాల్గొంది. హౌజ్‌లో తనదైన అల్లరి పనులతో టాప్ 5లో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించింది. తాజాగా తన ఇంస్టాగ్రామ్ అకౌంటులో కొన్ని ఫొటోస్ షేర్ చేసింది ఈ భామ. 9 సెప్టెంబర్ 1997న తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఓ హిందూ కుటుంబంలో జన్మించింది అందాల తార అలేఖ్య హారిక. ఈ బ్యూటీకి వంశీ కార్తీక్ అనే ఒక సోదరుడు కూడా ఉన్నాడు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాన్ని ఫాలో అయ్యేవారి సంఖ్య ఎక్కువే.. హైదరాబాద్ లోని ఓ పాఠశాలలో స్కూలింగ్ విద్య పూర్తిచేసింది. మెహదీపట్నంలో ఉన్నసెయింట్ ఆన్స్ కళాశాల నుంచి బ్యాచలర్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుంచి డిగ్రీ పట్టా పొందింది ఈ వయ్యారి భామ. అలేఖ్యకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్‌పై మక్కువ ఎక్కువ. చిన్నప్పటి నుంచి కొరియోగ్రాఫర్ కావాలని కోరిక. 2015లో ఆమె హైదరాబాద్‌లోని అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో ఎగ్జిక్యూటివ్‌గా చేరారు. అలేఖ్య దాదాపు మూడు సంవత్సరాలు అక్కడ పని చేసింది. ఆతర్వాత సోషల్ మీడియాలో పాపులర్ అయ్యింది. కొన్ని సినిమాల్లోనూ నటించింది. అలాగే ప్రైవేట్ ఆల్బమ్స్ లోనూ నటించింది దేత్తడి హారిక.


# ఆ హీరో తెగ ఇబ్బంది పెట్టేవాడు

: శ్వేతబసు



మొదటి సినిమాతోనే కుర్రకారును హృదయాల్లో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకుంది. కొన్నేళ్లుగా ఆమె తెలుగు సినిమాకు దూరంగా ఉంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె తన కెరీర్ గురించి మాట్లాడారు. ఒక తెలుగు సినిమా సెట్‌లో దారుణంగా అవమానించారని అన్నారు. ఆ సెట్‌లో ప్రతిఒక్కరూ శరీరాకృతి విషయంలో ఎంతగానె ఎగతాళి చేశారని చెప్పారు. ఆ మాటలు ఎంతగానో బాధించాయని ఆవేదన వ్యక్తం చేశారు. "నటిగా నేను సంతృప్తిగానే ఉన్నా. నాకు నచ్చిన సినిమాలు చేశాను. ప్రస్తుతం టెలివిజన్ ఇండస్ట్రీలో రాణిస్తున్నాను. కెరీర్ పరంగా ఇబ్బందిపడిన సందర్భాలు కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా ఒక తెలుగు సినిమా సెట్‌లో చాలా ఇబ్బందిపడ్డా. హీరోతో పోలిస్తే నేను ఎత్తు తక్కువగా ఉన్నానని సెట్‌లో ఉన్న ప్రతిఒక్కరూ నన్ను ఎగతాళి చ్టేసవారు. హీరో ఆరడుగులు ఉంటే ఈవిడేమో 5 అడుగులు ఉందని కామెంట్ చేసేవారు. ఇక, హీరోతో వచ్చిన సమస్య మరో స్థాయిలో ఉండేది. అతను ప్రతి సన్నివేశాన్ని మార్చేస్తుండేవాడు. గందరగోళానికి గురి చేసేవాడు. రీటేక్స్ ఎక్కువగా తీసుకునేవాడు. నిజం చెప్పాలంటే నాక్కూడా తెలుగు సరిగ్గా రాదు. కానీ, నేను ఏదో ఒకరకంగా డైలాగ్స్ నేర్చుకొని షూట్‌లో నడిపించేదాన్ని. అతను మాత్రం అలా కాదు. మాతృభాష తెలుగే అయినప్పటికీ అతనికి భాషపై పట్టు లేదు కానీ, నన్ను మాత్రం నా కంట్రోల్‌లో లేని నా ఎత్తు గురించి కామెంట్ చేసేవాడు. ఎత్తు అనేది వారసత్వంగా వస్తుంది కదా. దానికి నేనేం చేసేది. నాకు తెలిసి నేను అంత బాధపడిన సెట్ ఏదైనా ఉందంటే అదే" అని శ్వేతా బసు అన్నారు. 11 ఏళ్ల వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించింది శ్వేతా బసు ప్రసాద్. 'మక్డి' అనే సినిమా ఆమె నటించిన తొలి చిత్రం. 2008లో తెరకెక్కిన 'కొత్తబంగారు లోకం'తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు.

# రెండో సినిమా పాన్ ఇండియా హీరోతో



టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. అలా టాలీవుడ్‌కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ఇప్పుడు కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు విష్ణు హీరోగా నటిస్తున్న కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనలలో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది.'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫోటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed Published and owned by Polagoni Rajesh ,Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510.at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh,www.saisuryaa. com.mail :saisuryaadaily@gmail.com